# సెమీకండక్టర్ హబ్‌గా భారతదేశం

**విశ్వంభర, సంగారెడ్డిః**



భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ హబ్ గా మారే దిశగా క్రమంగా పురోగమిస్తోందని ఐఐటీ భువనేశ్వర్ లోని ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.విజయ శంకర్ ఆశాభావం వ్యక్తపరిచారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు/మెషీన్ లెర్నింగ్– 5జీ నుంచి 6జీకి నడిచే కమ్యూనికేషన్, అనుసంధానించిన ఇంటెలిజెన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్నరెండు రోజులకార్యశాలను గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ విజయ శంకర్ మాట్లాడుతూ, 28 నుంచి 22 నానోమీటర్ల వంటి అధునాతన నోడ్ లలో కొత్త సౌకర్యాలు వస్తున్నందున, భారతదేశ సెమీకండక్టర్ తయారీ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. '2028 నాటికి మన మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లకు శక్తినిచ్చే స్వదేశీ తయారీ చిప్ లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లను కలిగి ఉంటామని ఆశిస్తున్నాం. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమ బలమైన భాగస్వామ్యంతో, భారతదేశం ప్రపంచ సరఫరా గొలుసు (సప్లయ్ చైన్)లో కీలక పాత్ర పోషించనుంది'అని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థ కృత్రిమ మేధస్సు, సమాచార, వైద్య, ఉపగ్రహ,రక్షణరంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. బలమైన తయారీ సౌకర్యాలు నెలకొల్పాక, భారతదేశంవికసిత్, ఆత్మనిర్బర్‌భారత్ (అభివృద్ధి చెందిన, స్వావలంబన దేశం)గా మారే దిశగా ముందుకు సాగుతోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ఛార్జ్ డైరెక్టర్, ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మంజునాథాచారి గీతంలోని కమ్యూనికేషన్ టెక్నాలజీ, పరిశోధన మౌలిక సదుపాయాలను వివరించారు. అధునాతన ప్రయోగశాలలు, లైసెన్సు పొంది సాంకేతికతను గీతం వినియోగిస్తోందని, ఆయా సదుపాయాలను వివిధ వర్సిటీల నుంచి వచ్చిన విద్యావేత్తలంతా సందర్శించి, తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి, 5జీ, 6జీలో తాజా పరిణామాలను సమగ్రంగా పరిశీలించమని సదస్యులను ప్రోత్సహించారు. ఏఐ/ఎంఎల్ తదుపరి తరం కమ్యూ నికేషన్ వ్యవస్థలను ఎలా మారుస్తుందో అర్థం చేసుకోవడానికి విద్యావేత్తలు, పరిశ్రమలను ఒకచోట చేర్చడమే ఈ కార్యశాల లక్ష్యమని కన్వీనర్ డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ రెండు రోజుల వర్క్ షాపులో ఐఐటీలు, ఇస్రో, డీఆర్‌డీవో, ఇతర సంస్థల నుంచి ప్రముఖ వక్తలు నైపుణ్యోపన్యాలు చేయనున్నారు. డాక్టర్ ఇ.అరుణ్ జ్యోతి వందన సమర్పణతో ప్రారం భోత్సవ కార్యక్రమం ముగిసింది.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

**విశ్వంభర, కేసముద్రంః**




అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కేసముద్రం మండలం ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సంవత్సరాల తరబడి అద్దెలు చెల్లిస్తూ నివాసం ఉంటున్నారని అన్నారు . అంతేకాకుండా అలాంటి వారికి ఇందిరమ్మ ఇల్లు రాక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు . ఇందిరమ్మ పథకం కోసం తొలుత గ్రామసభల్లో అసలైన లబ్ధిదారులను ఎంపిక చేశారని, అయితే వారిని పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీ సూచించిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు ఆరోపించారు . అసలైన నిరుపేదలు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కలేదని తెలిపారు . అర్హులను పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీల సభ్యులకు అనుకూలంగా ఉన్న వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేసి, గ్రామసభల్లో తీర్మానం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, బానోత్ సుగుణ, బుర్ర శ్రీదేవి, వాంకుడోత్ లక్ష్మి, దరంసోత్ సునీత, దరంసోత్ మున్ని, బానోత్ సుధాకర్, గుగులోత్ చక్రి, బానోత్ శంకర్, వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## సీఎం వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కాదా?

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**



రాష్ట్రంలో పోలీసులు కాంగ్రెస్‌కు కొమ్ము కాస్తున్నారని.. నవీన్‌యాదవ్ బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించినాచర్యలుతీసుకోవడం లేదని మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి ఇంకా మూడు రోజుల గడువే ఉన్నదని.. ఎన్నికల కమిషన్ దృష్టికి బీఆర్ఎస్ చాలా అంశాలు తీసుకెళ్లిందని.. అయినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు కోడ్‌ను ఉల్లంఘించేలా ఉన్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈసీని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే పథకాలు బంద్ అవుతాయని సీఎం అనడం కోడ్ ఉల్లంఘన కాదాఅని నిలదీశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే జూబ్లీహిల్స్‌కు రానని మంత్రి అజారుద్దీన్ అనడం కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం ఎలా చేస్తారో చూస్తా అని కాంగ్రెస్ అభ్యర్థి బెదిరించడం కోడ్ ఉల్లంఘన కాదా? అని అడిగారు. ఎన్నికల ప్రధానాధికారికి ప్రతిరోజూ తమ పార్టీ నేతలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు సీఈవో నిష్పక్షపాతంగావ్యవహరించాలన్నారు. సుదర్శన రెడ్డి తమ ఫిర్యాదులపై ఎందుకు స్పందించడం లేదని.. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు కనీసం ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని నిలదీశారు. ఈసీ పక్షపాత వైఖరిపై హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళతామని వెల్లడించారు. మత కలహాలు రేపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని.. ఎన్నిక ముగిసేలోపు ఏవైనా ఘర్షణలు జరిగితే సీఈవోదే బాధ్యత అని అన్నారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పని చేయకపోతే అది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. కేంద్ర బలగాలను జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మోహరించాలని, ఢిల్లీలోనూ తమ బృందం సీఈసీకి ఫిర్యాదు చేసిందని తెలిపారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

**విశ్వంభర, శంకర్‌పల్లిః**

సైబర్ జాగరూక్తా దివస్ సందర్భంగా ఐసీఫై ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ , హైదరాబాద్‌లో గురువారం సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ పోలీస్ మార్గదర్శకాల్లో భాగంగా సైబరాబాద్ పోలీస్ సహకారంతో జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ యోగేష్ గౌతమ్ హాజరై విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌హెచ్‌ఈ వైస్ చాన్సలర్ ఇన్‌ఛార్జ్ శ్రీ టీ. కోటి రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి, ఐబీఎస్ డైరెక్టర్ డా. కే.ఎస్. వేణుగోపాల్, డైరెక్టర్ డా. కే.ఎల్. నారాయణ, మోకిల ఎస్‌హెచ్‌వో బి. వీరబాబు, ఎస్ఐలు కోటేశ్వర్ రావు, చిన్నా రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథి యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నేటి కాలంలో సైబర్ మోసాలు సాధారణ నేరాలు కాకుండా ప్రొఫెషనల్ డిజిటల్ నెట్‌వర్క్‌ల రూపంలో మారాయని తెలిపారు. మోసగాళ్లు మానసిక ప్రలోభాలు, కార్పొరేట్ శైలిలో కమ్యూనికేషన్ ద్వారా ప్రజలను మోసగొడుతున్నారని హెచ్చరించారు. ప్రధానంగా మూడు రకాల సైబర్ మోసాలను వివరించారు:ఫేక్ చిన్న లాభాలు చూపించి నమ్మకం తెచ్చుకుని, చివర్లో పెద్ద మొత్తంలో డబ్బు దోచుకుంటారని చెప్పారు.రిస్క్‌లేని హైరిటర్నులు ఉన్నచోట 100% మోసమే." అని స్పష్టం చేశారు.కొత్త ఐపివోలల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, ఫేక్ సలహాలు సోషల్ మీడియాలో పంచుతున్నారని చెప్పారు. అధికారిక సెబి, ఎన్‌ఎస్‌ఈ వెబ్‌సైట్లను మాత్రమే నమ్మాలని సూచించారు."చిన్న మొత్తంలో మొదలుపెట్టి, మరింత పెట్టి మరింత సంపాదిస్తావు" అనే ఉచ్చులో ప్రజలు పడిపోతున్నారనివివరించారు.విద్యార్థులకు ఆయన పలుసూచనలు ఇచ్చారు తెలియని లింక్‌లను క్లిక్ చేయకండి. ఓటీపీ లేదా పాస్‌వర్డ్ ఎవరితోనూ




పంచుకోకండి అన్వెరిఫైడ్ యాప్‌లు లేదా ట్రేడింగ్ ప్లాట్‌ఫార్మ్‌లను వాడకండ అనుమానాస్పద లింక్‌లు లేదా మోసాలను వెంటనే 1930 కాల్ చేసి5 రిపోర్ట్ చేయండి"సైబర్ సేఫ్టీ అంటే టెక్నాలజీ కాదు... అది అనుసరణ – డిసిప్లిన్" అని ఆయన ఉద్ఘాటించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని అనేక ప్రశ్నలు అడిగారు. వాటికి సైబరాబాద్ పోలీస్ బృందం సమాధానాలు ఇచ్చింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఐనా క్లబ్, మెస్సెంజర్‌క్లబ్, క్లబ్‌నైజీరియా సభ్యులు చురుకైన పాత్ర పోషించారు.ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన వి. మధుసూధన రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలపై అవగాహన

**విశ్వంభర, పరిగిః**



మండల పరిధిలోని సుల్తాన్పూర్ పాఠశాలలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.. నిర్భయ చట్టం, సిసి కెమెరాలు ఏర్పాటు, షి టీం నెంబర్ 181, డ్రగ్స్ నిషేధం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామపతి, షీ టీం సభ్యురాలు సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్. బ్రదర్స్ నూతన షోరూం ప్రారంభం




**విశ్వంభర, హనుమకొండః**

దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా, 2025 నవంబరు 6వ తేదీన, తెలంగాణలో చరిత్ర సృష్టించిన వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూమ్ అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది.వ్యాపారరంగంలో ప్రముఖ దార్శనికుల్కైన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు , దివంగత పి.సత్యనారాయణ, సుదూరదృష్టితోప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ ,సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్లను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా వరంగల్‌లోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని చూరగొంది. ప్రముఖ ,సినీ తార శ్రీలీల, ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతిని వెలిగించి, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె సరికొత్త షోరూమ్‌ను సందర్శించి వరంగల్‌లోని షాపింగ్ ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్.బ్రదర్స్ రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు.వరంగల్‌లో షోరూమ్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో– కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ రూ.149ల ప్రారంభ ధరతో కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్ట్రన్‌వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి.సంస్థ ఛైర్‌పర్సన్, హోల్ టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు , తమ వరంగల్ షోరూమ్‌లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు.సంస్థ ,మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సీర్ణ రాజమౌళి. భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు.సంస్థ .హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు వరంగల్‌వాసులకు స్వాగతం పలుకుతూ వరంగల్‌లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్‌కి విచ్చేయాల్సిందిగా కోరారు.

## ఉచిత దంత వైద్యశిబిరం

**విశ్వంభర, మేడిపల్లిః**




జగిత్యాల జిల్లా గోవిందారం గ్రామంలో జే ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ మరియు దంత వైద్యశాల డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో భీమారం మండలం గోవిందారం జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్, మరియు ప్రైమరీ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మెగా దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, అనంతరం వైద్యులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ బ్రష్ చేయడం ఎలా, మరియు దంత వ్యాధులలో పలు వ్యాధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు, అనంతరం 250 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షల నిర్వహించి బ్రష్లు, పేస్టు, మౌత్ వాష్, ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హుస్సేన్ , ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజేశం, అమ్మ అమ్మ ఆదర్శ పాఠశాల . కమిటీ చైర్మన్, పుల్ల ఉమాదేవి, మాజీ సర్పంచ్, తోకల నరసయ్య, ఎన్ఆర్ఐ సభ్యులు పేట నారాయణ, పుల్ల దేవయ్య, శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు, పేట వెంకటేష్, మరియు వెంకటేష్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎర్రబెల్లి దయాకర్‌రావుపై ఈసీకి ఫిర్యాదు

**విశ్వంభర, వరంగల్ః**



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావుఎన్నికల కోడ్‌ఉల్లంఘించారంటూ టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటి ఈసీకి ఫిర్యాదు చేసింది. గురువారం ఈ మేరకు ఆ కమిటీ చైర్మన్‌పి.రాజేష్‌కుమార్?ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎర్రబెల్లి దయాకర్?రావు బీఆర్ఎస్ జెండా చిన్న పిల్లలతో కలిసి నినాదాలు చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన దయాకర్?రావుపైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్థానిక అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. దీనికి సంబంధించిన ఆధారాలను పొందుపర్చినట్లుగా రాజేష్ కుమార్‌పేర్కొన్నారు.

## గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక యాక్ట్

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా ఒక యాక్ట్ తీసుకురాబోతుందని కార్మిక శాఖ మంత్రి వివేక్?వెంకటస్వామి తెలిపారు. గురువారం సచివాల యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 12న జరగబోయే క్యాబినెట్ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం పొందనుంది. ఈ బిల్లు రాహుల్ గాంధీ ఆలోచనల్లో భాగంగా తీసుకువస్తున్నామని చెప్పారు.మంత్రి వర్గం ఆమోదం తర్వాత బిల్లును అసెంబ్లీకి ప్రవేశపెడతామని, కొత్త చట్టం ద్వారా భద్రత, హక్కులు, సామాజిక రక్షణ కల్పించబోతున్నామని స్పష్టం చేశారు. కొత్త చట్టం ఎలా ఉపయోగపడుతుంది, ఎలాంటి మార్పులు, చేర్పులు అవసరమో కూడా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుంది. గిగ్ వర్కర్ల భవిష్యత్తు భద్రపరచడంతో పాటు వారికి స్థిరమైన హక్కులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## స్కూళ్లకు సర్కారు కీలక ఆదేశాలు.. నేడు వందేమాతర గీతం పాడాలి

**విశ్వంభర, హైదరాబాద్ః**



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నేడు అన్ని స్కూళ్లల్లో ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతం ఆలపించాలని ఉత్తర్వులు పంపింది.వందేమాతరం రచించి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టాలని కేంద్రం రాష్ట్ర సీఎస్ లకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సర్కార్ తాజాగా స్కూళ్లకు ఉత్తర్వులిచ్చింది. పాఠశాలతోపాటు, కలెక్టరేట్లు, అన్ని ప్రభుత్వ ఆఫీసులలో రేపు ఉదయం తప్పనిసరిగా వందేమాతరం పాడాలని పేర్కొంది. కాగా దేశ ప్రజలంతా అందులో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు పిలుపునిచ్చింది.

## వైభవంగా దీపావళి స్నేహ మిలన్..

**విశ్వంభర, హైదరాబాద్ :**



అగర్వాల్ సమాజ్ మురళీనగర్ శాఖ దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం మురళీనగర్‌లోని సంకట్ మోచన్ హనుమాన్ ఆలయం సమీపంలో వైభవంగా జరిగింది. శాఖ మంత్రి దినేష్ కుమార్ కేడియా విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం కార్యక్రమంలో మొదటగా భగవాన్ అగ్రసేన్‌జీ 18 గోత్రాల ప్రకారం 18 హారతి పల్లెములతో మహాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, సలహాదారు బద్రివిశాల్ బన్సల్, మంత్రి వికాస్ కిసాన్, కోశాధికారి అచల్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖ సీనియర్ సభ్యులు ప్రమోద్ కేడియా, కరోడీమల్ నర్సింగ్‌పురియా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తాకు స్వాగతం పలికారు.శాఖ అన్ని పదాధికారులు వికాస్ కిసాన్, అచల్ గుప్తాలకు స్వాగతం పలికారు.ప్రమోద్ కేడియా శాఖ పదాధికారులకు, సభ్యులకు శాఖ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభ్యుల హాజరును బట్టి 10 వెండి నాణేలను లక్కీ డ్రాలో ఉంచారు. శాఖలో అదనంగా సంగీత కార్యక్రమం నిర్వహించారు.అగర్వాల్ సమాజ్ మురళీనగర్ శాఖ కార్యాలయంలో దీపావళి స్నేహ మిలన్ సందర్భంగా తెలంగాణ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌కు శాఖ సీనియర్ సభ్యులు కరోడీమల్ నర్సింగ్‌పురియా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు దినేష్ షాబాజ్‌పురియా, ఉపాధ్యక్షులు మహేంద్రకుమార్ సింగానోడియా, మంత్రి దినేష్ కుమార్ కేడియా, సహ మంత్రి ముఖేష్ గోయల్, కోశాధికారి ఉమేష్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు రాజేంద్ర భల్వాలే, కార్యవర్గ సభ్యులు రాకేష్ నర్సింగ్‌పురియా, ఇతర సభ్యులు పాల్గొన్నారు.